

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి



మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం 26 ఫిబ్రవరి 2025


# ఇంటర్మీడియట్ ,పదవ తరగతి వార్షిక పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



## పరీక్షలు జరిగే ప్రదేశాలలో ఆ సమయానికి (163) బిఎన్ ఎస్ఎస్ సెక్షన్ అమలు / జిల్లాలో పది వార్షిక పరీక్షలకు (68) సెంటర్లలో మొత్తం (10387) మంది విద్యార్థులు : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్


మిగతా 5లో


# పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసే

## పాఠశాలలు కళాశాలలకు ఈనెల 26, 27న సెలవు

సంగారెడ్డి మేజర్ న్యూస్: ఈనెల 27న జరగనున్న గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 26, 27 తేదీలలో సెలవు ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ క్రాంతి వల్లూరు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ కు ముందు రోజు 26వ తేదీన పోలింగ్ ఏర్పాట్ల కోసం సెలవు ప్రకటించగా, 27న ఎన్నికల నిర్వహణ కోసం సెలవు ప్రకటించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.






# జపాన్ సుకురాకు ఎంపికైన విద్యార్థిని సన్మానించిన కలెక్టర్

## స్రవంతి డిస్క్ లిఫ్టర్ ప్రాజెక్టుపై ప్రశంసలు



సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి: జపాన్ సుకురా ప్రోగ్రామ్ కోసం ఎంపికైన ఆందోలు మండలం కన్సాన్పల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని స్రవంతిను మంగళవారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెతో మాట్లాడిన కలెక్టర్, జపాన్ ప్రయాణం ద్వారా సాంకేతిక పరిజ్ఞానం, విజ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు.

స్రవంతి రూపొందించిన "డిస్క్ లిఫ్టర్" ప్రాజెక్టు గురించి కలెక్టర్ ఆసక్తిగా వివరాలు తెలుసుకున్నారు. ఈ ప్రాజెక్టు వినూత్నత, ఉపయోగితను అభినందించిన ఆమె, ఇలాంటి ప్రయోగాలు దేశానికి, సమాజానికి ఉపయుక్తంగా మారాలని అన్నారు. కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ, "మన జిల్లాకు మంచి పేరు తీసుకురావడం గర్వించదగిన విషయం. మరింత కృషి చేసి మెరుగైన శాస్త్రవేత్తగా ఎదగాలి" అని స్రవంతిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, గైడ్ ఉపాధ్యాయుడు సిద్దేశ్వర తదితరులు పాల్గొన్నారు

# 8వ తేదీన జాతీయ లోకదలాత్

### - కేసుల పరిష్కారం కోసం సత్వర న్యాయం.
### : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ .జి.భవాని చంద్ర.



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు సుప్రీంకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న మార్చ్ నెల 8వ తేదీన (శనివారం) జాతీయ లోకదలాత్ లో రాజీ మార్గాన కేసులను పరిష్కరించుకొని సత్వర న్యాయం- సమన్యాయం పొందగలరు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టులలో అనగా సంగారెడ్డి ,జహీరాబాద్, జోగిపేట్ మరియు నారాయణఖేడ్లలో ఈ జాతీయ లోక అదాలత్ నిర్వహిస్తున్నామని, దీనిని అందరూ ప్రజలు ,కక్షిదారులు ఉపయోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ .జి .భవాని చంద్ర కోరనైనది.




# ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## విద్యావంతుడైన నరేందర్ రెడ్డిని గెలిపించాలి : ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్



నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్ : ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని ఏఐసిసి కార్యదర్శి విశ్వనాథన్ మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే 56 వేల ఉద్యోగాలు కల్పించిందని గుర్తు చేశారు బిజెపి టిఆర్ఎస్ పార్టీలు చీకటి ఒప్పందాలు పెట్టుకొని కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని ఓడించేందుకు కుట్ర పన్నుతున్నారన్నారు ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ బలపరిచిన విద్యావంతుడైన నరేందర్ రెడ్డి గెలుపు పొందడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో దేవర కద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ మైనంపల్లి హనుమంతరావు మెదక్ పార్లమెంట్ పార్లమెంట్ కాంటెస్టెడ్ నీలం మధు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి నాయకులు కరుణాకర్ రెడ్డి మల్లేశం వెంకట్ రెడ్డి నవీన్ గుప్త మండలాల నాయకులు పాల్గొన్నారు.

# పై చదువుల కోసం స్కాలర్ షిప్ లు ఉపయోగపడతాయి

***- నర్సాపూర్ నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించాలి - బాలికల విద్య కోసం స్కాలర్ షిప్ అందజేసిన మలబార్ గోల్డ్ ట్రస్ట్ : ఇంటర్మీడియట్ జిల్లా అధికారి మాధవి.***

నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : మలబార్ గోల్డ్ ట్రస్ట్ అందించే స్కాలర్ షిప్ లు విద్యార్థినిలు పై చదువులు చదువుకోడానికి ఎంతో ఉపయోగపడతాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి అన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలకు కుకుట్ పల్ల మలబార్ గోల్డ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 54 మంది విద్యార్థినిలకు ఒక్కొక్కరికి 8 వేల చొప్పున స్కాలర్ షిప్ లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి మాధవి మాట్లాడుతూ విద్యార్థినీల జీవితాలను మార్చడంలో మలబార్ గ్రూప్ యొక్క బలమైన నమ్మకానికి ప్రత్యక్ష నిదర్శనం స్కాలర్ షీప్ ప్రోగ్రాం అన్నారు. సమాజంలో యువతలకు ఉన్న అడ్డంకులను తొలగించడానికి కట్టుబడి ఉన్న మలబార్ గోల్డ్ ముందుకు రావడం ఎంతో అభినందనీయమన్నారు. విద్యా అవకాశాలను మెరుగుపరుచుకునే తమ ఆకాంక్షలను నెరవేర్చుకుంటూ సమాజానికి ఉపయోగపడాలని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి సూచించారు. బాలికల కోసం




విద్యా స్కాలర్ షీప్ అందచేసేందుకు ముందుకొచ్చిన మలబార్ గోల్డ్ ట్రస్ట్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు ఇలాంటి పేద విద్యార్థుల కోసం ఆలోచించి ముందుకొచ్చిన మలబార్ గోల్డ్ యజమాన్యానికి మరియు సిబ్బంది నీ ఆమె అభినందించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శేష చారి అధ్యాపకు బృందం తో పాటు ప్రణీత్, మలబార్ గోల్డ్ మేనేజర్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న సాగర్ కాలువల ద్వారా వచ్చే
## సాగు నీటిని దొంగ తనంగా వృదా చేయరాదు : ఇరిగేషన్ డి ఈ శ్రీకాంత్



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డు మల్లయ్యపల్లి గ్రామం ద్వార వచ్చే మల్లన్న సాగర్ కాలువల ద్వారా వచ్చే సాగు నీటిని మల్లయ్య పల్లి రైతులు ప్రజలు దొంగతనంగా పైపుల ద్వారా వృదా చేయరాదని ఇరిగేషన్ డి ఈ శ్రీకాంత్ దుబ్బాక ఎస్సై గంగా రాజు అన్నారు. మల్లన్న సాగర్ కాలువ నీటిని వృధా చేయకుండా మీకు సరియైన మోతాదులో నీళ్లు ఇవ్వడానికి డి ఈ ఏ ఈ లు సరైన మేరకు నీళ్లను వదులుతారని దొంగతనంగా ఎవరు కాలువకు ఉన్న పైపుల నుండి నీళ్లు వదలకుండా ఉండాలని గ్రామస్తుల అందరికి తెలియజేశారు. ఇదే విషయాన్ని గ్రామస్తుల మధ్యన గ్రామ రైతులు యువకులు ఈ సమాచారాన్ని అందరికి అందేలాగా చూడలంటు ప్రతి ఒక్కరికి చెప్పడం జరిగిందని నిమ్మ యాదయ్య తెలియజేశారు. మల్లన్న సాగర్ కాల్వ నీళ్లను దొంగతనంగా వదిలిపెడితే వాళ్లపైన చట్టపరంగా చర్య తీసుకుంటామని చెప్పడం జరిగిందన్నారు.

# కల్వకుంట పాఠశాలలో జరిగిన సంఘటన అవాస్తవం
## ప్రధానోపాధ్యాయురాలు మాధురి దేవి

రామాయంపేట మేజర్ న్యూస్ : కల్వకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సంఘటన అవాస్తవమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జొన్న గడ్డ మాధురి దేవి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని తో ఉపాధ్యాయుడు అసభ్యకరంగా ప్రవర్తించాడని టాయిలెట్లు శుభ్రం చేసి చేయించారన్న మాట అవాస్తవమన్నారు. పాఠశాలలో సోషల్ సబ్జెక్ట్ ఉపాధ్యాయుడు ఈనెల 11న వారి కుటుంబ సభ్యులు బాగా లేకపోవడంతో విధులకు హాజరు కావడం లేదన్నారు.విద్యార్థిపై ఉపాధ్యాయుడు అసభ్యకరంగా ప్రవర్తించాడా అనే విషయంపై తల్లిదండ్రులను పాఠశాలకు పిలిపించి వారి వివరణ అడగా విద్యార్థి పై ఆరోపణలు చేయడం మానుకోవాలని మాపై నిందారోపణలు చేయకుండా చూసుకోవాలని పాఠశాలలో లిఖితపూర్వకంగా లెటర్ రాసి ఇవ్వడం జరిగింది. ఇట్టి విషయంపై జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారి వివరణ కోరగా ఇందులో ఎలాంటి వాస్తవాలు లేవని ఇట్టి సంఘటనపై ఎవరు పాఠశాలకు ఫిర్యాదు చేయలేదని వివరణ ఇచ్చామని తెలిపారు .పాఠశాలలో సోషల్ సబ్జెక్టు సంబంధించి ఉపాధ్యాయుడు సెలవులో




ఉండడంతో విద్యార్థులకు సబ్జెక్టు పరంగా ఇబ్బందులు గురవుతున్నారని త్వరలోనే తాత్కాలిక ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు.ఇకనైనా పాఠశాలపై ఆరోపణలు చేయకుండా పిల్లల భవిష్యత్తును కాపాడాలని కోరారు.

# ఘనంగా శ్రీ ఉమా సంగమేశ్వరాలయ జీర్ణోద్ధారణ స్వర్ణోత్సవ శత కుంభాభిషేక కళ్యాణ వేడుకలు



నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నిజాంపేట్ మండల పరిధిలోని బాచేపల్లి గ్రామంలో వెంకటాపురం ఉమా సంగమేశ్వర గత రెండు రోజులుగా జీర్ణోద్ధరణ స్వర్ణోత్సవ శత కుంభాభిషేక కళ్యాణ వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి ఈ కార్యక్రమం మూడు రోజులుగా జరుగుతాయని నిర్వహకులు తెలిపారు కార్యక్రమంలో భాగంగా గురు ప్రార్థన విఘ్నహార గణపతి పూజ ఋషభ పూజ స్వస్తి పుణ్యవచనం పంచ విధిరక్ష సూత్రధారణ



గ్రహ మండల అహహనాది పూజలు అష్టోత్తర శతకులస స్థాపన ఉమ సంగమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం శివరాత్రి 26వ రోజున అంగరంగ వైభవంగా జరుగుతాయన్నారు ఈనెల 27న కుస్తీ పోటీలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిర్మాణ పనులకు అడ్డొస్తే
## చట్టపరమైన చర్యలు తీసుకుంటాం
### : మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి



రేగోడు మేజర్ న్యూస్: రాజా రామ్మోహన్ రాయ్ ఫౌండేషన్ ద్వారా గ్రంథాలయం నిర్మాణ కోసం 50 లక్షల నిధులు కేటాయించడం జరిగిందని మెదక్ జిల్లా గ్రంథాలయం చైర్మన్ సుహాసిని రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన రేగోడులో గ్రంథాలయం నిర్మాణం పనుల్లో జాప్యం ఎందుకు జరుగుతుందని పరిశీలించడానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ వచ్చి పరిశీలించడం జరిగింది. నిర్మాణం పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ తో మరియు స్థానికులతో జాప్యానికి గల కారణాలను తెలుసుకున్నారు. గ్రంథాలయం నిర్మాణం కోసం మా సంస్థ పేరు పైన చేసిన రిజిస్ట్రేషన్ పేపర్స్, గ్రామపంచాయతీ అనుమతి తగు ధ్రువపత్రాలు అన్నీ ఉన్నాయని, నిర్మాణం పనులు చేపట్టనీయకుండా ఒక్క వ్యక్తి మా కాంట్రాక్టర్ కు అడ్డగించడం ఏమిటని ప్రశ్నించారు. గ్రంథాలయం నిర్మాణం పనులకు అడ్డగిస్తే ఎంతటి వారైనా సరే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని చైర్మన్ హెచ్చరించారు. గ్రంథాలయం నిర్మాణం జరగకుండా కాంట్రాక్టర్ కు అడ్డగిస్తే కేటాయించిన నిధులు ల్యాప్స్ అవుతాయని తెలిపారు. అభివృద్ధి పనులకు, ప్రజా ప్రతినిధులు, యువత, గ్రామస్తులు సహకరించాలని అన్నారు. నిర్మాణం పనులకు అడ్డొస్తున్న వారు వారి స్థలంలో వారు బౌండ్రి వేసుకోవాలని సూచించారు. గ్రంథాలయం నిర్మాణ పనులు మా సంస్థకు చేసిన రిజిస్ట్రేషన్ స్థలంలోని చేపడుతున్నామని చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది. నరేందర్ రెడ్డి ,శంకర్ , యాదగిరి, లైబ్రేరియన్ సుజాత, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు భవాని, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# కుంగ్-ఫు టోర్నిలో రామాయంపేట విద్యార్థుల ప్రతిభ




రామాయంపేట మేజర్ న్యూస్ : రెండవ ఓపెన్ నేషనల్ కుంగ్ ఫు ఎస్ బి ఆర్ కప్ 2025 టోర్నీలో రామాయంపేట షాలిన్ కుంగ్- ఫు విద్యార్థులు ప్రతిభ చాటారు. సోమవారం సంగారెడ్డి వారియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో బాదర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో పలు విభాగాల్లో పథకాలు సాధించారు. కె . శివకృష్ణ గౌడ్ బ్లాక్ బెల్ట్ ఫైట్ విభాగంలో గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధించగ, చిలుక సురేష్ ఉత్తమ పోరాటాన్ని ప్రదర్శించి బెస్ట్ ఫైటర్ అవార్డును అందుకున్నాడు. అలాగే, అల్ కలర్ బెల్ట్ ఫైట్ విభాగంలో మాసుల అధ్యశ్రీ గోల్డ్ మెడల్, మాసుల సుహార్షిణి సిల్వర్ మెడల్ గెలుచుకున్నారు. ఇప్పటి వరకు తమ శిక్షణతో విద్యార్థులను ప్రోత్సహించిన మాస్టర్ లు పి. సందీప్, ఎ. ప్రశాంత్, విజయ్ స్వామిలకు బెస్ట్ ఇన్స్ట్రక్టర్ అవార్డులు లభించాయి. విజేతలకు శిక్షకులు సీనియర్ మాస్టర్ ఏం శ్రీనివాస్, సీనియర్ మాస్టర్ ఎస్కే హైమద్ అభినందనలు తెలియజేస్తూ, హర్షం వ్యక్తం చేశారు. మరింత మంది విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# బందారం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



కొండపాక మేజర్ న్యూస్: మండల పరిధిలోని బందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు విద్యార్థులు ఉపాధ్యాయుల వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడంలో తమ కలలు వ్యవహరించారు జిల్లా విద్యాధికారిగా నిమ్మ అభిషేక్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు రాగుల అర్చన మండల విద్యాధికారిగా కట్ట అనురాధ వ్యాయామ ఉపాధ్యాయులుగా రాగుల అఖిల తమ విధులను నిర్వహించారు ఉపాధ్యాయులుగా రవళి అంజలి స్రవంతి పావని భవాని అలేఖ్య ఉపాధ్యాయులుగా విహరించి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు ఉపాధ్యాయులు వారు నిర్వహిస్తున్న బోధన ను పర్యవేక్షించారు అత్యుత్తమ విద్య బోధన గావించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రామచంద్రం చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం నిమ్మ వెంకటరెడ్డి నరసింహారెడ్డి శ్రీనివాసరెడ్డి భాగ్యలక్ష్మి కనకయ్య మల్లారెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొప్పల్ ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్: మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కొప్పోల్ ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయంలో ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.. మంగళవారం ఉదయం నుండి పుణ్యాహవాచనము.. రుత్విక్ వరణము.. అగ్ని ప్రతిష్టాపన.. దుర్గాభవానికి అభిషేకము.. హెూమము తదితర కార్యక్రమాలు వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో నిర్వహించారు.. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు రాజశేఖర్ రెడ్డి.. సీతారామారావు.. గాండ్ల సంగమేశ్వర్.. సతీష్ గౌడ్.. శంకరయ్య.. పరమేశ్వర్ రెడ్డి.. ఆలయ పూజారులు సంగప్ప మహేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.. పేట ఎస్ఐ శంకర్ ఆధ్వర్యంలో జాతరకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**– స్వపరిపాలనతో విద్యపై శ్రద్ధ, స్వీయ అనుభవం పెరిగే అవకాశం – ఆకునూర్ పాఠశాల హెచ్ఎం మెడిచేల్మి అయోధ్య**

చేర్యాల : చేర్యాల మండలంలోని ఆకునూర్ గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్కరోజు ఉపాధ్యాయులుగా, విద్యా శాఖ అధికారులుగా విద్యార్థులు వ్యవహరించారు. ఈ ఒక్క రోజు విద్యార్థులు కనపర్చిన తీరు ఉపాధ్యాయులను, తల్లి తండ్రులను, గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా డీఈఓ గా వ్యవహరించిన అందె అశ్వంత్ పాఠశాలను సందర్శించి రిజిస్ట్రార్ రికార్డులను పరిశీలించిన అనంతరం తరగతి గదులల్లో కి వెళ్లి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల పాత్ర వహించిన విద్యార్థిని, విద్యార్థులు పాఠశాలలోని మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెడిచేల్మి అయోధ్య మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి ద్వారా విద్యతోపాటు, సమాజంలో ఏవిధంగా ఉండాలన్న విషయంలో స్వీయ అనుభవం ద్వారా విద్యార్థిని, విద్యార్థులు స్వయంగా తెలుసుకొని వారీ జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని అది నెరవేర్చుకునే విధంగా కృషి, పట్టుదలతో ముందుకు సాగాలి అని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల పాత్ర పోషించిన విద్యార్థులు మాట్లాడుతూ మేము ఒకరోజు తరగతులు చెప్పడానికి చాలా కష్టపడ్డామని మరి రోజు ఎంతో కష్టపడి మాకు మా ఉపాధ్యాయులు బోధిస్తున్నారని విషయాన్ని అనుభవంగా తెలుసుకున్నామని తెలియజేశారు .మరియు ఈ స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా మేము ఒక్కరోజు ఉపాధ్యాయులుగా ఉండటం వల్ల ఉపాధ్యాయు వృత్తి ఎంతో ఉన్నతమైనది అనుభవ పూర్వకంగా మేము తెలుసుకున్నామని నేటి నేడు పాల్గొన్న ఉపాధ్యాయవిద్యార్థులు తెలియజేశారు. తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ గా అందె అశ్వంత్, ఎంఈఓ గా గాంతుల శ్రీజ, హెచ్ఎం గా సూర వైష్ణవి, డీఈఓ కు అసిస్టెంట్ గా ఇరుమల్ల రిషి వర్ధన్, షేక్ షాజహాన్, ఎంఈఓ కు అసిస్టెంట్ గా కడారి శృతి, పీఈటీ లుగా తుంగ సాయి చరణ్, తిమ్మాపురం ప్రణయ్, ఉపాధ్యాయులుగా సూర మైథిలి, హుస్సేన్ బీ, జక్కు సహస్ర, అమరగొండ మోహన్, ఆరే స్నేహ, షేక్ ఇమ్రాన్, కడుదూరి స్పందన, అమరగొండ రితీష్, షేక్ మజ్మా, బందనకంటి వరుణ్, శనిగరం కార్తిక్, బక్కోని సాత్విక్, అటెండర్లుగా షేక్ రషీద్, షేక్ రిషాద్ లు వ్యవహరించారు. అనంతరం వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీసీ చైర్పర్సన్ తోట్ల రాజేశ్వరి, గౌరవ సభ్యులు అందె అశోక్, ఉపాధ్యాయులు శ్యాంసుందర్ రెడ్డి, రాధాబాయి, సమ్మయ్య, ప్రేమ్ కుమార్, నరేష్, రాజయ్య, సరోజినీ దేవి, భవాని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులైన సూర రాజు, తదితరులు పాల్గొన్నారు.



# విరాళాలతో సీతయ్య గుడి అభివృద్ధి

## శివరాత్రికి ముస్తాబైన దేవాలయాలు



రామాయంపేట మేజర్ న్యూస్: రామాయంపేట పట్టణంలోని సిద్దిపేట రోడ్డులో ఉన్న శ్రీ రాజ రాజేశ్వర దేవాలయం (సీతయ్య గుడి) శివరాత్రికి ముస్తాబయింది... పట్టణంలో అతి ప్రాచీనమైన గుడిలో సీతయ్య గుడి ఒకటి... అయితే గుడిలో కొన్ని సౌకర్యాలు లేని కారణంగా భక్తులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా దేవాలయ కమిటీ సభ్యుల సూచన మేరకు కొంతమంది దాతలు ముందుకు వచ్చి గుడిని అభివృద్ధి పరిచారు.. ప్రతి సంవత్సరం మహాశివరాత్రికి భక్తులు ఈ గుడికి తండోపతండాలుగా వచ్చి భోలా శంకరుని కరుణాకటాక్షములు పొందుతారు పట్టణములో సీతయ్య గుడి అంటే తెలియని వారు ఉండరు. ఆలయ ప్రధాన అర్చకులు డీజీ శ్రీనివాస శర్మ. రామాయంపేట పట్టణానికి చెందిన మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సరాపు సౌభాగ్య శ్యాంసుందర్, కొత్త శ్రీనివాస్, కొత్త నాగరాజు, స్వర్గీయ గద్దె బాల కిష్టయ్య-రుక్కమ్మ, పబ్బ శ్రీనివాస్, స్వర్గీయ బాజా నరసింహులు-లక్ష్మి, కటికె శివ లాల్ తదితర దాతలు ముందుకు వచ్చి దేవాలయంలో పెండింగ్లో ఉన్న పనులను తమ సొంత ఖర్చులతో పూర్తి చేయించారు.
బుధవారం మహాశివరాత్రి సందర్భంగా రామాయంపేట పట్టణంలో ఉన్న శివాలయాలు ముస్తాబ్ అయ్యాయి.. రంగురంగుల విద్యుత్ దీపాలతో, కాంతులతో , వివిధ రకాల పూలతో దేవాలయాలను అలంకరించారు... బుధవారం తెల్లవారుజాము నుండే భక్తులు శివాలయానికి వచ్చి అభిషేకాలు చేయనున్నారు.

# పోచమ్మ ఆలయ మురికి కాలువకు మోక్షం

## హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



అందోల్ మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రధాన సమస్యల్లో ఒక్కటైనా మురికి కల్వ పనులకు మోక్షం లభించిందని చెప్పవచ్చు. మున్సిపల్ పరిధిలోని 17,18,19 వార్డులలో మురికి నీరు పోచమ్మ ఆలయం ఇరువైపులా ఉన్న మురికి కాలువ లోకి చేరి పోచమ్మ గుడి, గౌని చౌరస్తా వరకు మురికి నీరు రోడ్డుపై ప్రవహించేది. గత ప్రభుత్వం నిమ్మకు నీరుతినట్లు వ్యవహరించి ప్రజల సమస్యలను పట్టించుకోకుండా గాలికి వదిలేసిన విషయం తెలిసిందే. ఇటీవల ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పట్టణంలో పర్యటించే సమయంలో స్థానిక కౌన్సిలర్ చిట్టిబాబు మంత్రి దృష్టికి తీసుకురాగానే, తక్షణమే మురికి కాల్వ శుభ్రం చేసి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు ప్రారంభించాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో గత 15 రోజులుగా పట్టణంలో అండర్ డ్రైనేజ్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. డ్రైనేజ్ పనులను చూసి స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి అన్ని తరగతుల్లో విద్యాబోధన అందించారు. వీరిలో ప్రధానోపాధ్యాయులుగా మృదుల, డీఈవోగా వినయ్ కుమార్, కలెక్టర్ గా జగదీశ్వరి, అడిషనల్ కలెక్టర్ గా ధనుష్ కుమార్, ఉన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఐశ్వర్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి : జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

## ● ఎమ్మెల్సీ ఎన్నికలకు మైక్రో అబ్సర్వర్‌లు,ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: ఈనెల 27న జరగనున్న గ్రాడ్యుయేట్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన మూడవ విడత మైక్రో అబ్సర్వర్, ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ (యాదృచ్ఛిక పక్రియ ) కలెక్టర్ కార్యాలయములో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆధ్వర్యంలో జిల్లా అధికారులు మంగళవారం పూర్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడారు. ఈ నెల 27న జరిగే శాసన మండలి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎన్నికల పోలింగ్ కోసం సంగారెడ్డి జిల్లాలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు. మైక్రో అబ్సర్వర్ లు,ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి అయినదని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. శాసనమండలి పట్టభద్రుల నియోజవర్గానికి సంబంధించి జిల్లాలో 25652 మంది ఓటర్లు ఉండగా, ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు 2690 మంది ఉన్నారని వివరించారు. ఈ మేరకు పట్టభద్రుల నియోజకవర్గానికి 40 పోలింగ్ కేంద్రాలను, ఉపాధ్యాయ సెగ్మెంట్ కు 28 పోలింగ్ కేంద్రాలను కలుపుకుని జిల్లాలో మొత్తం 68 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. 4 రెవిన్యూ డివిజన్లు , 28 రెవెన్యూ మండలాల తో పాటు మున్సిపల్ పట్టణాలలో ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఓటర్ల సౌలభ్యం కోసం ఉపాధ్యాయ, పట్టభద్రుల పోలింగ్ స్టేషన్లు దాదాపు ఒకే ప్రాంగణంలో ఉండేలా ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక పీ.ఓ, ఒక ఏ.పీ.ఓ, ఇద్దరు ఓ.పీ.ఓల చొప్పున నలుగురు అధికారులతో కూడిన బృందం పోలింగ్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. 68 పోలింగ్ కేంద్రాలకు సరిపడా పోలింగ్ సిబ్బందిని నియమించడంతో పాటు మరో 20 శాతం అదనపు సిబ్బందిని కూడా రిజర్వ్ లో ఉంచామని, వీరికి పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లచే రెండు దఫాలుగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ పరిశీలకులు నిశితంగా పరిశీలన జరిపేలా వారికి కూడా శిక్షణ అందించామన్నారు. పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులు, ఇతర ఓటింగ్ సామాగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు 26వ తేదీ సాయంత్రం లోపే చేరుకొని పోలింగ్ కోసం తగిన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు. ఈ మేరకు జహీరాబాద్ ,సంగారెడ్డి ,అందోల్ , నారాయణఖేడ్ డివిజన్ కేంద్రాల్లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ సిబ్బంది అక్కడి నుండి బ్యాలెట్ బాక్సులు, సామాగ్రిని తీసుకుని సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా రవాణా సౌకర్యం, ఇతర అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన మీదట బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ కు చేర్చడం జరుగుతుందన్నారు. ఎన్నికల నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. 27న ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( రెవెన్యూ )మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏవో పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కౌడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా వార్షికోత్సవ వీడుకోలు సమావేశం

## ప్రభుత్వ కళాశాలలు కార్పొరేట్ కాలేజీలకు ధీటుగా పనిచేస్తున్నాయి : ప్రిన్సిపల్ వెంకట సుబ్బయ్య

కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండల కేంద్రంలోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నాడు విద్యార్థిని విద్యార్థుల వార్షికోత్సవ వీడుకోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ వెంకట సుబ్బయ్య అధ్యక్షతన కొనసాగింది.

మొదట సరస్వతి అమ్మవారి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఇటు కళాశాలకు అటు తల్లిదండ్రులకు మంచి




పేరు తీసుకురావాలని విద్యార్థులను సూచించారు. విద్యార్థులు చదువు పైన గౌరవం, క్రమశిక్షణతో ఉన్నప్పుడే చదువుల్లో రాణించగలరని అన్నారు. అంతే కాకుండా ఇంటర్ విద్య ఎంతో ముఖ్యమైనదని ఈ విద్యనే పై చదువులకు ఎంతో తోడ్పడుతుందని అన్నారు. ఈ సంవత్సరం జరగబోయే వార్షిక పరీక్షలలో పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఉంచుతున్నట్లు ఈ సందర్భంగా విద్యార్థులకు తెలిపారు . కావున విద్యార్థులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని పరీక్షలు జాగ్రత్తగా రాయవలసిందిగా సూచించారు. విద్యార్థిని విద్యార్థులు ప్రతిరోజు భోజన విషయంలో ఇబ్బందులు పడుతుండడంతో ఈ విషయాన్ని ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ కృష్ణ ఆదిత్య దృష్టికి తీసుకుపోగా ప్రభుత్వం వచ్చే సంవత్సరంగాను మధ్యాహ్న భోజన పథకం తప్పక అమలు చేయడం జరుగతుందనీ విద్యా కమిషనర్ తెలిపినట్లు ఈ



సందర్భంగా పేర్కొన్నారు ఈ సంవత్సరం జరగబోయే ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో మంచి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఇంజనీరింగ్ , మెడికల్ , సివిల్స్ మరియు సీఏ లకు సంబంధించి హైదరాబాద్ లోఉచిత కోచింగులు ఇప్పిస్తానని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హామీ ఇచ్చినట్లు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుబ్బయ్య తెలిపారు. అనంతరం గత సంవత్సరం మార్చ్ 2024 లో జరిగిన వార్షిక పరీక్షలలో టాప్ మార్కులు సాధించిన విద్యార్థి విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులను ప్రధానం చేశారు. ఇందులో భాగంగా మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపుకు చెందిన శృతి కీర్తన కు 441/470, సింధుజకు 401/470, బీసీకి చెందిన షేక్ మెహ్రెన్ కు 392/440, కే సంధ్య 402/440, సిఇసి కు చెందిన సాయి తేజ 390/440 కళాశాల ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. అనంతరం కళాశాల మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు డీజే ఆటపాటలతో సంతోషంగా గడిపారు. మొదటి సంవత్సరం విద్యార్థి విద్యార్థులు రెండవ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు భావోగ్వేదాల మధ్య వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ గిరిధర్ రావు , మణికాంత్, సురేందర్, భాస్కర్ , చంద్రయ్య , శ్రీనివాస్ గౌడ్, దుర్గయ్య లక్ష్మారెడ్డి, షబ్బీర్ , జానకి , లత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జీనియస్ పాఠశాల లో జీనియస్ నోలెడ్జి హబ్ కార్యక్రమం.

## - పాల్గొన్న టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ సదాశివపేటలో జీనియన్స్ నోలెడ్జి హబ్– 2025 కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్.జి.బంగ్లా భారతి, తూర్పు విజయనిర్మల రెడ్డి మరియు గవర్నమెంట్ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శకుంతల విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన జీనియన్స్ నోలెడ్జి హబ్ 2025 ప్రదర్శనలను వీక్షించి సంతోషాన్ని వ్యక్తపరిచి ప్రథమ మరియు ద్వితీయ ప్రాజెక్టులను ఎంపిక చేయండి జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా భవిష్యత్తులో మంచి సైంటిస్టులుగా ఎదిగి ఉన్నత శిఖరాలకు చేరవలసిందిగా సూచించారు. విజేతలకు బహుమతులు మరియు ప్రశంస పత్రాలను అందజేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో స్కూల్ వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్, కరస్పాండెంట్ రఘు వర్ధన్ రెడ్డి, డైరెక్టర్లు నీలకంఠం మరియు అమరేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ ప్రణీత రెడ్డి ,స్కూల్ టీచర్లు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# చివరి రోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : పట్టబద్రుల ఎమ్.ఎల్.సి ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో సదాశివపేట పట్టణంలో ప్రైవేట్ కళాశాలల లెక్చరర్లను కలసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి సీరియల్ నెంబర్ 2 కి మొదటి ప్రాధాన్యత ఓట్ వేసి గెలిపించాలని కోరిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పాలన లో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. సదాశివపేటలోని ప్రగతి, ఉజ్వల మరియు భవిత కళాశాల కరస్పాండెంట్ బాలరాజుకు మరియు కళాశాలలోని లెక్చర్లకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గడీల రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సడాకుల కుమార్, సదాశివపేట మండల పార్టీ అధ్యక్షులు చాట్ల సిద్దన్న, పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, మరియు కాంగ్రెస్ నాయకులు పిల్లోడి విశ్వనాథం,పట్నం సుభాష్, గుండు రవి,శరత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకే సైన్స్ ఫెయిర్ యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:విద్యార్థుల్లోని సృజనాత్మక ప్రతిభను గుర్తించేందుకే సైన్స్ ఫెయిర్ ఉపయోగపడుతుందని బొల్లారం మున్సిపల్ యువజన నాయకుడు వి ప్రవీణ్ రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని మల్లన్న బస్తి'కి చెందిన బొల్లారం పబ్లిక్ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్ అండ్ ఫుడ్ ఫీస్ట్ కార్యక్రమాన్ని శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ కొత్వాల్ హరికృష్ణ రెడ్డి, వి.ప్రవీణ్ రెడ్డి, ఆయా పాఠశాలల కరస్పాండెంట్లతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ... సైన్స్ ఫెయిర్'ల ద్వారా సృజనాత్మకత బయటపడుతుందన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలపై నైపుణ్యాన్ని వెలికి తీయడం వీటి లక్షమన్నారు. ప్రతి విద్యార్థి ప్రత్యేక శ్రద్ధ వహించి చదవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభను అటు తల్లిదండ్రులు ఇటు గురువులు ప్రోత్సహించాలన్నారు. సైన్స్ ఫెయిర్'లో తయారుచేసి ప్రదర్శించిన పలు పరికరాలను వీక్షించారు. ప్రదర్శనలో ఉత్తమ సైన్స్ ప్రాజెక్టులను ఎంపిక చేసి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రభు కుమార్, పాస్టర్ జోబాబు, కరస్పాండెంట్లు ఉదయ భాస్కర్ రెడ్డి, లోకనాదం, సింహాచలం, శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి కి పటిష్టమైన బందోబస్తు : పోలీస్ కమిషనర్ .అనురాధ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మహాశివరాత్రి, పెద్దపట్నం సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని పోలీస్ కమీషనర్ అనురాధ మంగళ వారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. బందోబస్తును 3 సెక్టార్లుగా విభజించడం జరిగిందన్నారు.

టెంపుల్ ఆవరణ చుట్టుపక్కల దర్శన ప్రదేశాలు ఒక సెక్టరుగా ,తోటబావి పెద్దపట్నం వేసే ప్రదేశం రెండవ సెక్టార్ గా , పార్కింగ్ ప్రదేశాలు మూడవ సెక్టార్ గా విభజించడం జరిగిందన్నారు. ప్రతి ప్రదేశాన్ని పరిశీలించి భారీ కేటింగ్ తదితర అంశాల గురించి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నారు.

వేలాదిగా తరలి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.కంట్రోల్ రూంను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ప్రతి డిపార్ట్మెంట్ సంబంధించిన వారు కంట్రోల్ రూంలో అందుబాటులో వుండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు మరియు విఐపి దర్శనం, శీఘ్ర దర్శనం, సాధారణ దర్శనం మూడు విభా మూడు విభాగాలుగా విభజించడం జరిగిందన్నారు. పెద్ద తోట బావి పెద్దపట్నం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందనీ,పార్కింగ్ ప్రదేశాలలో మరియు టెంపుల్ ఆవరణలో 80 సీసీ కెమెరాలతో పటిష్టమైన నిఘాఏర్పాటు చేయడం జరుగుతుందనీ తెలిపారు.

ఎసిపిలు/04, సిఐలు/19, ఎస్ఐలు/30 ఏఎస్ఐలు/ హెడ్ కానిస్టేబుళ్లు,/ కానిస్టేబుళ్లు/ మహిళా కానిస్టేబుళ్లు/ మహిళ హొంగార్డులు/,బీడీ టీమ్స్, యాక్సెస్ కంట్రోల్, రోప్ పార్టీ మొత్తం అధికారులు సిబ్బంది 343, మందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

పార్కింగ్ ప్రదేశాలు తోటబావి సమీపంలో ఎడమవైపు చుట్టు కాంపౌండ్ వాళ్ళు ఉన్న ప్రదేశంలో విఐపి పార్కింగ్,చేర్యాల, కిష్టంపేట మరియు సిద్దిపేట, కొమురవెల్లి కమాన్ నుండి వచ్చే వాహనదారులు కొమురవెల్లి బస్టాండ్ పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో వాహనాల పార్కింగ్,హైదరాబాద్, ప్రజ్ఞాపూర్, కొడకండ్ల, చిన్న కిష్టాపూర్ కొండపోచమ్మ టెంపుల్ నుండి వచ్చే వాహనదారులకు పెట్రోల్ పంపు వెనుక భాగమున, పద్మశాలి నిత్య కళ్యాణ సత్రం ఎడమ వైపు ఉన్న ఖాళీ ప్రదేశంలో పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పార్కింగ్ ప్రదేశాల్లో తప్ప ఇతర ప్రాంతాలలో ఎవరు వాహనాలు పార్కు చేసుకోవద్దనీ,వాహనాలు టెంపుల్ ఆవరణలోనికి అనుమతి లేదన్నారు. శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణానికి వచ్చే భక్తులు పోలీసు వారి సలహాలు సూచనలు పాటించి వాహనాలు పార్కింగ్ ప్రదేశంలో పార్కు చేసి ప్రశాంతంగా దేవుని దర్శనం చేసుకుని వెళ్లాలని సిపి సూచించారు.

# ఇంటర్మీడియట్ ,పదవ తరగతి వార్షిక పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

## పరీక్షలు జరిగే ప్రదేశాలలో ఆ సమయానికి (163) బిఎన్ ఎస్ఎస్ సెక్షన్ అమలు / జిల్లాలో పది వార్షిక పరీక్షలకు (68) సెంటర్లలో మొత్తం (10387) మంది విద్యార్థులు : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....జిల్లాలో ఇంటర్మీడియట్ పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, ఆర్టీసీ డిఎం సురేఖ, ఇంటర్మీడియట్ అధికారి మాధవి ఇతర జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఇంటర్మీడియట్, పదవ తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మార్చ్ 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పది పరీక్షలకు (68) సెంటర్లలో మొత్తం (10387) మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒకరు చొప్పున, సిట్టింగ్ స్క్వాడ్ లు, చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంటల్ అధికారులను నియమించామన్నారు. మూడు రూట్లలో రూట్ అధికారులను కేటాయించామని వెల్లడించారు.జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలు 30 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు 14224 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారని తెలిపారు.%శ్రీ%ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో 163 బిఎన్ ఎస్ఎస్ సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో పారిశుధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు తాగునీరు, మూత్రశాలల సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్ష పేపర్లను తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో బందోబస్తు నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేని వాటికి బారికేడ్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లు అందుబాటులో ఉండాలని, ఆశా వర్కర్ లను నియమించాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. అలాగే ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల పని తీరును సరిచూసుకోవాలని తెలిపారు.

# ఐకేపీ సిబ్బందికి సమీక్ష సమావేశం



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్: మండల కేంద్రమైన రాయికోడ్ లో సమాఖ్య కార్యాలయంలో రాయికోడ్ మండలానికి చెందిన సీసీలకు వివో ఏ లకు బ్యాంక్ లింకేజి పై రివ్యూ సమావేశం మంగళవారం డీఆర్డిఓ నిర్వహించరు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమంలో మహిళను గుర్తించి ఉపాధి అవకాశాన్ని మహిళలు ఉపయోగించుకోవాలన్నారు.ప్రతి గ్రామంలో మండలంలో ఆసక్తిగల మహిళలు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు ఎంపిక చేసి వారి ద్వారా నూతన ఆదాయ అభివృదిని చెప్పలని సిబ్బంది కీ తెలిపారు బ్యాంకు లింకేజీ నీ టార్గెట్ అచ్యుమెంట్ చేయాలని ఇబ్బందికి తెలపడం జరిగింది ఈయొక్క కార్యక్రమంలో డిపిఎం రవీందర్ , ఏపియం నర్సింలు , సీసీలు వివో ఏ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు వాటర్ ట్యాంక్‌లో పడి వ్యక్తి మృతి



కొండాపూర్ మేజర్ న్యూస్: కొండాపూర్ మండలంలోని గుంతపల్లి మల్లేపల్లి మల్లేష్ తండ్రి అనంతయ్య, వయస్సు 40 సం,, లు అనే వ్యక్తి తేదీ 24-02-2025 నాడు రాత్రి 9.30 గంటల సమయంలో గుంతపల్లి గ్రామంలోని నీళ్ల ట్యాంక్ లో ట్యాంక్ లో నీళ్లు నిండాయి లేదా అని చూడడానికి వెల్లి, ట్యాంక్ ఎక్కి ట్యాంక్ లోపలికి నిచ్చెన సహాయంతో దిగుతుండగా, ప్రమాదవశాత్తు నిచ్చెన జారిపోయి నిచ్చనతో పాటుగా అతడు కూడా నీటిలోకి జారిపోయి నీటిలో మునిగి చనిపోయినాడు. మృతుని భార్య అయినా మల్లేపల్లి కల్పన ఇచ్చిన దరఖాస్తు మేరకు కొండాపూర్ SI హరిశంకర్ కేసు నమోదు చేసుకుని పరిశోధన ప్రారంభించారు.

# కౌడిపల్లిలో వైన్స్ షాపులను మూసివేస్తున్న ఎక్సైజ్ అధికారులు



కౌడిపల్లి మేజర్ న్యూస్: ఈ నెల గురువారం తేదీ 27 న జరగబోయే కరీంనగర్ నిజాంబాద్ మెదక్ ఆదిలాబాద్ ఎమ్మెల్సీ పట్టభద్రులు మరియు ఉపాధ్యాయుల ఎన్నికల కోడ్ సందర్భంగా మండల కేంద్రంలోని వైన్స్ దుకాణాలను మంగళవారం సాయంత్రం నర్సాపూర్ ఎక్సైజ్ సిఐ పద్మ అదేశాల మేరకు ఎస్ఐ రాఘవేందర్ ఆధ్వర్యంలో వైన్స్ దుకాణాలకు సిల్ వేశారు. మంగళవారం సాయంత్రం 4 గంటల నుండి తేదీ 27 న సాయంత్రం 4 గంటలకు తెరవబడతాయని ఈ సందర్భంగా ఎస్ఐ రాఘవేందర్ తెలిపారు.

# ఫిక్సబుల్ బోలార్డ్ మరియు స్ప్రింగ్ బోలార్డ్ డార్క్ ఐ లను ఏర్పాటు



కౌడిపల్లి మేజర్ న్యూస్: మెదక్ - హైదరాబాద్ జాతీయ రహదారి 765 డి పై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం నర్సాపూర్ సిఐ ఏ. జాన్ రెడ్డి మరియు కౌడిపల్లి ఎస్సై ఎ.రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నాడు జాతీయ రహదారిపై ప్రమాదాలు జరుగు స్థలాలను గుర్తించి ఫిక్సబుల్ బోలార్డ్ మరియు స్ప్రింగ్ బోలార్డ్ డార్క్ ఐ లను ఏర్పాటు చేయడం జరిగినది.

# కుటుంబ సర్వే గురించి అవగాహన కల్పించిన బీసీ కమిషనర్ మెంబర్ బాల లక్ష్మీ.

చేర్యాల మేజర్ న్యూస్ : ఈరోజు చేర్యాల మున్సిపాలిటీలో బీసీ కమిషనర్ మెంబర్ గారు బాల లక్ష్మీ .కుటుంబ సర్వే గురించి మాట్లాడటం జరిగింది.కుటుంబ సర్వేలో నమోదు కాని వారి వివరాలు నమోదు చేసుకునే విధంగా వారు అవగాహన కల్పించడం జరిగింది. కుటుంబ సర్వేను 100% పూర్తి చేసే విధంగా చెప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఇమ్యునరేటర్లు ఆర్పీలు సూపర్వైజర్లు మున్సిపాలిటీ స్టాఫ్ పాల్గొనడం జరిగింది.

# మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి అవగాహన కల్పించిన చేర్యాల సిఐ శ్రీను



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలో తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి, సీసీ కెమెరాలు, ఈవిటీజింగ్ సైబర్ నేరాల గురించి, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన చేర్యాల సిఐ శ్రీను, హుస్నాబాద్ షీటీమ్ బృందం.చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు.ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలి.తల్లిదండ్రులను విద్యను నేర్పిన గురువులను జీవితంలో ఎప్పుడూ మర్చిపోవద్దు.సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి.అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి.గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు.తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకోవాలి.చదువు ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చు.ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగం చేసే ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకొని ఉద్యోగం సాధించిన వారే.నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది.ఈ సందర్భంగా చేర్యాల సీఐ శ్రీను మాట్లాడుతూలి కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి. గతంలో జరిగిన నేరాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి. భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవల గురించి. మహిళలు గృహహింసకు వరకట్నం గురించి శారీరకంగా మానసికంగా హింసించే తదితర అంశాల గురించి స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు. విద్యార్థులు యొక్క గోల్ గురించి. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు తదితర అంశాల గురించి మరియు చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశ చాలా కీలకమని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ బిక్షం, మరియు ఉపాధ్యాయులు హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళ కానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం




గజ్వేల్ మేజర్ న్యూస్ : స్థానిక స్వయం ప్రతిపత్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గజ్వేల్ లో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నిఖత్ అంజుమ్ తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమం సమన్వయ కర్త డాక్టర్ భవాని మాట్లాడుతూ సర్ సీ వెంకట రామన్ భారత దేశం నుండి నోబెల్ బహుమతి పొందిన మొట్ట మొదటి శాస్త్రవేత్త అని, రామన్ ఎఫెక్ట్, స్కాటరింగ్ గురించి వివరించారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ అలివేలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైన్స్ పట్ల అవగాహనతో ఉండాలని, వృక్ష శాస్త్ర విభాగాధిపతి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ సైన్స్ పట్ల చేయాల్సిన కృషిని గుర్తుచేస్తూ తమ వృత్తిని రీసెర్చ్ కోణంలో ఎంచుకోవాల్సినట్లుగా సూచించారు. ఈ సందర్భంగా కళాశాల లో 'తమకు నచ్చిన శాస్త్రవేత్త – జీవిత చరిత్ర' అనే అంశంపై ఉపన్యాస పోటీలో నిర్వహించి, మనోజ్ కుమార్, మదన్, హాజీబాబా లను విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్, అధ్యాపకులు జ్యోతి, లావణ్య, శివ శంకర్, పద్మ, అమలాదేవి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నంగునూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సాయం పాలన




నంగునూర్ మేజర్ న్యూస్: నంగునూరు ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా విద్యార్థులె తొటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఒక్క రోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు,ప్రధానోపాధ్యాయులుగా భావన శ్రీ, కలెక్టర్ గా చెలికాని సాయి రాం,డిఈఓగా సాయితేజ,ఎంఈఓగా శశాంక్,ఉపాధ్యాయులుగా సాయినాథ్,రాజేందర్,లిఖిత్ రెడ్డి, కార్తిక్,అర్చన, వైష్ణవి,కార్తీక, తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందచేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క రోజు గురువుల బాధ్యతలను తీసుకుని ఉపాధ్యాయుల యొక్క పని భారాన్ని చూశారు కనుక బాగా చదివి ఉత్తమ ఫలితాలు పొంది గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి హెచ్ఎం రవీంద్ర రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు కాలుజారి వాగులో పడి వ్యక్తి మృతి



మర్కుకు మేజర్ న్యూస్: కా లకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు కాలు జారి చెరువులో పడి మృతి చెందిన ఘటన మర్కు క్ మండల పరిధిలో ని మంగళవారం చోటుచేసుకుంది. మర్కుకు ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్ ఈసీఎల్ కు చెందిన అంజయ్య (40) అనే వ్యక్తి మర్కు క్ మండలం నరసన్నపేట గ్రమంలో విద్యుత్ స్తంభాల కు గుంతలు తీయడానికి తన బంధువులతో కలిసి వచ్చాడు. కాలకృత్యాలు తీర్చుకోవడానికి కూడవెల్లి వాగు వద్దకు వెళ్లడు. . కాల్ జారీ వాగులో పడడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకున్నారు. గజ ఈతగాలతో వాగులో గాలింపు చర్యలు చేపట్టి ఆంజనేయులు వెలికి తీశారు. కసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.


# ఘనంగా తల్లి వందనం





సిద్దిపేట అర్బన్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని జెడ్పిహెచ్ఎస్ వెల్క టూరు పాఠశాల ఆవరణలో మంగళ వారం రోజున సామూహిక మాతృ వందనం కార్యక్రమం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సామాజిక సమ–రసత తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ జి మాట్లాడుతూ విద్యార్థులకు భారతీయ సంస్కృతిని, సాంప్రదాయాలను మరియు కుటుంబ వ్యవస్థ గురించి వివరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానాచార్యులు ముంద్రాతి రమేష్ మాట్లాడుతూ తల్లిదండ్రుల గొప్పతనాన్ని వివరించారు. వారికి ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ వారి తల్లుల పాద పూజ చేసి వారి పాదాలకు నమస్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు మండల విద్యాధికారి రాజేశ్వర్ రావు , రిటైర్డ్ హెడ్ మాస్టర్ మల్లారెడ్డి తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# హైనా దాడిలో దుడ్డే మృతి



మద్దూరు/మేజర్ న్యూస్: హైనా దాడిలో దుడ్డే మృతి చెందిన సంఘటన మద్దూరు మండలంలోని వంగపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చల్ల ఏసు రెడ్డి రోజులానే సోమవారం రాత్రి తన పాడి గేదెలతో పాటు దుడ్డేను తన వ్యవసాయ భావి వద్ద తన పశువుల పాకలో కట్టేసి ఇంటికి వచ్చి తెల్లవారుజామున తిరిగి వెళ్లి చూసేసరికి దుడ్డే తీవ్ర గాయాలయ్యి మృతి చెంది కనిపించిందనీ రైతు తెలిపాడు. హైనా దాడి చేయడంతోనే దుడ్డే మృతి చెందినట్లు రైతు ఏసు రెడ్డి వాపోయాడు. గత కొంతకాలంగా ఉమ్మడి మద్దూరు మండలంలో హై నా దాడిలో గొర్రెలు మేకలు పశువులు మృతి చెందుతున్నాయని దీనిపట్ల అటవీ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి హైనా భారి నుండి కాపాడాలని రైతుల కోరుతున్నారు.

# అక్రమ కట్టడాలపై కమిషనర్ చర్యలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ యంత్రాంగం చర్యలు తీసుకున్నారు. .మున్సిపాలిటీ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా చేపడుతున్న అక్రమ కట్టడాలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో మంగళవారం కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి అక్రమ నిర్మాణాన్ని టౌన్ ప్లానింగ్ అధికారి పవన్ తో కలిసి పరిశీలించారు. అనంతరం వాటిని జెసిబి తో కూల్చివేతలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ పి. మధు సుధన్ రెడ్డి మాట్లాడుతూ... ఎవరైనా అనుమతులకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు చేపడితే ఉపేక్షించేది లేదని అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ పవన్, మున్సపాల్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# మానవత్వానికి మారుపేరుగా నిలుస్తున్న పాతబస్తీ ఉప్పుగూడ ఆశోక్‌నగర్ నివాసి

## సంఘ సేవకుడు వి.హెచ్. కిషన్

- "నిరుపేద అంతిమ యాత్ర నిర్వహించే సమితి"ద్వారా నిరుపేదలు చనిపోతే వారి అంత్యక్రియల నిర్వహణ
- సెంట్రింగ్ కార్మికుడిగా-ఆటో డ్రైవర్‌గా-సంఘ సేవకుడిగా-చివరికి అంతిమ యాత్రలు నిర్వహించే అవతారం
- రాష్ట్రంలోని అన్ని శ్మశాన వాటికల్లో నిరుపేదలు మృతి చెందితే,వారి దహన సంస్కారాలు ఉచితంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించాలి










సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అది అక్షరాల పాతబస్తీ ప్రాంతంలోని ఉప్పుగూడ ఆశోక్‌నగర్ బస్తీ చారిత్రాత్మకమైన "శ్రీకాళికా మాతా దేవాలయం" ప్రహారీగోడకు అనుకునే ఉండే మురికివాడ ప్రాంతం. ఆ ప్రాంతంలోనే ఓ 50 గజాల,సాదా,సీదా రేకుల ఇల్లు. ఆ ఇంటి పైన చూస్తేచాలు.... ఒక్కసారిగా అందరు షాక్ కావల్సిందే. ఏందుకంటారా.... అందరు తమ ఇండ్లకు సదనం...నిలయం....పలు రకాల పేర్లతో అందంగా ఇంటిని ముస్తాబు చేసుకుంటారు. అయితే.... ఇక్కడి వ్యక్తి రేకుల ఇంటి పైన ఉన్న బోర్డునుచూస్తే అందుకు ఆశ్చర్యపోవల్సిందే .ఏందుకం టారా.... అక్షరాల అతని ఇంటి పైన పెద్ద అక్షరాలతో లిఖించిన పెద్ద బోర్డు దర్శనం ఇస్తుంది. అ బోర్డులో ఏ ముందంటే..... "నిరుపేద అంతిమ యాత్ర నిర్వహించే సమితి" అనే పేరు పెద్ద అక్షరాలతో దర్శనం ఇస్తుంది. వాస్తవానికి ఏవరైన తన ఇంటిపైనే అంతిమ యాత్ర నిర్వహించే బోర్డు పెట్టుకోడానికే ఎంతో జంకుతారు. అయితే, ఈ వ్యక్తి విషయం గురించి తెలుస్తే, అంతా ఆశ్చర్య పోవల్సిందే. ఇంతకి ఆ వ్యక్తి ఏవరో తెలుసా.... అతనే మెడలో,చేతిలో కడియాలు వేసుకుని, సన్నని మీసాలు తిప్పి కనిపిస్తాడు. ఏవరైనా నిరుపేద చనిపోతే సమితి తరపున మృతుడి కుటుంబానికి అండగా నిలిచి,వారినుంచి ఒక్క రూపాయికూడా ఆశించకుండా సమితి తరపున అంత్యక్రియలు నిర్వహించడంలో ఎంతో కీలక పాత్రను పోషిస్తున్న వ్యక్తియే "వెట్టి హైనల కిషన్ (56). అతను చదివింది పదవ తరగతి వరకే, అయినప్పటికి, ఆయన సమాజంపట్ల ఎంతో ప్రేమను కనబరుస్తుంటాడు. అతని బ్రతుకు జీవనం ఏలా సాగిందంటే..... పొట్ట కూటికోసం ఏమాత్రం సిగ్గు పడకుండా మొదట సెంట్రింగ్ కార్మికుడిగా.... ఆటో డ్రైవర్‌గా.... స్థానిక సంఘ సేవకుడిగా.... ఎంతో కీలకమైన పాత్రను పోషించాడు. అన్ని పాత్రలు పోషించిన తర్వాత ప్రస్తుతం ఆయన ఏకంగా నిరుపేదలు చనిపోతే దహన సంస్కారాలకు డబ్బులులేని వారికి తాను అండగా నిలుస్తానని,తమ సమితి ప్రతినిధుల,దాతల సహకారంతో ఏవరైనా నిరుపేదలు చనిపోతే,వెంటనే మృతుడి ఇంటికివెళ్ళి,మరణించిన వారి శవానికి శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించడం ఎంతో ఆశ్చర్యకరమే. శ్మశాన వాటికలో దహన సంస్కారాలు నిర్వహించడంకూడా ఎంతో ఖర్చుతో కూడుకున్నదే. అంతటి ఖర్చునుసైతం సమితి తరపున భరించి, మరణించిన నిరుపేదల అంత్యక్రియలను ఎంతో చక్కగా నిర్వహించడంలో కిషన్,సమితి ప్రతినిధులు పోషిస్తున్న పాత్ర ఎంతో అమోఘం....అద్భుతం....

**వి.హెచ్. కిషన్ వ్యక్తిగత బ్రతుకు జీవనంకు సంబంధించిన పూర్తి వివరాలు....**

పాతబస్తీ ఉప్పుగూడలోని ఆశోక్‌నగర్‌కు చెందిన వి.హెచ్.కిషన్ 1968లో స్వర్గీయ జంగయ్య,తల్లి స్వర్గీయ వి.హెచ్.బాలమ్మల దంపతులకు జన్మించారు. కిషన్ సతీమణి వి.హెచ్. అరుణ,కూతుళ్ళు భార్గవి,ఆర్తీ,జయంతిలు ఉన్నారు. కిషన్ భార్య సమితిలో వర్కింగ్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వి.హెచ్. కిషన్ తండ్రి చనిపోవడంతో,కుటుంబ బరువు బాధ్యతలు ఇతనిమీదే పడింది. బ్రతుకు జీవనంకోసం కిషన్ మొదట 1985వ సంవత్సరంనుంచి 2010 వరకు సెంట్రింగ్ కార్మికుడిగా పనిచేశాడు. ఆ తర్వాత 1998వ సంవత్సరంనుంచి 2004 వరకు ఆటో డ్రైవర్‌గాకూడ జీవనాన్ని కొనసాగించాడు. ఆ తర్వాత సోషల్ వర్కర్‌గా పనిచేస్తూ ఉప్పుగూడ,లలితాబాగ్ డివిజన్‌లోని పలు బస్తీ ప్రజలనుకల్సి వారి సమస్యలను తెలుసుకుని,స్థానిక ప్రజాప్రతినిధులను ,బల్దియా,మండల, జలమండలి,విద్యుత్ అధికారులనుకల్సి తనవంతు సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. కరోనా మహామ్మారి సమయంలో నిరుపేదలకు బియ్యం,కూరగాయలనుకూడ పంపిణీ చేశారు. ఇదిలా ఉండగా దారిద్ర్యరేఖకు దిగువగా ఉండి నిరుపేదగానున్న వ్యక్తి ఆకస్మాత్తుగా చనిపోయి, అంత్యక్రియలు చేసేందుకు మృతుడి కుటుంబీకులవద్ద డబ్బులు లేక దుఃఖంలోనున్న మృతుడి కుటుంబీలనుచూసి ఎంతో చలించిపోయి, ఇకనుంచి ఏ కులానికి చెందిన దారిద్ర్యరేఖకు దిగువనున్న నిరుపేదలు ఏక్కడైనా సరే,వారి దహన సంస్కారాలను నిర్వహించాలనే ధృఢ సంకల్పాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. ఇంకేముంది.... 2022లో ప్రత్యేకంగా స్థానికంగానున్న కొందరితోకల్సి ఏకంగా "నిరుపేద అంతిమ యాత్ర నిర్వహించే సమితి"పేరిట స్వచ్ఛంధ సంస్థ ప్రారంభానికి శంఖారావం పూరించారు.

**వి.హెచ్. కిషన్ చేపడుతున్న అంతిమ యాత్ర కార్యక్రమానికి అండగా నిలుస్తున్న సమితి ప్రతినిధులు..** "నిరుపేద అంతిమ యాత్ర నిర్వహించే సమితి"సంస్థ వ్యవస్థాపక అధ్యక్షు లుగా వి.హెచ్. కిషన్,చైర్మన్ వి. శ్రీహరి, చీఫ్ అడ్వయిజర్ వర్కల సత్యనారా యణ,ప్రధాన కార్య దర్శి సిహెచ్. నాగరాజ్ ,జాయింట్ సెక్రెటరి జి. బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. సత్యనారా యణ,(టైలర్),వర్కింగ్ వైస్ ప్రెసిడెంట్ వి.హెచ్. అరుణ ,ఎం. ఆశోక్,జి. నరేం దర్,వి. ఆంజ య్య,ఎం. సతీష్,ఎ. పం డరినాథ్,జి. జనార్ధన్,ఎస్.శేఖర్,ఏ. అనంతరెడ్డి,ఎస్ .శ్రీనివాస్‌గౌడ్‌తోపాటు మరికొందరు దాతలు కిషన్ చేపడుతున్న కార్యక్రమాల్లో తమవంతు సామాజీక సేవలో తగిన పాత్రను పోషిస్తున్నారు. ప్రస్తుతం సమితిలో 40మందికిపైగా ఉన్న సభ్యుల తోపాటు కొందరు దాతలుకల్సి, ఉచిత అంత్యక్రియల కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఇప్పటివరకు తమ సమితి 10 మంది మరణించిన నిరుపేదలకు అంత్యక్రియలను మృతుడి కుటుంబీకులతోకల్సి దగ్గర ఉండి అంత్యక్రియలను నిర్వహించడం జరిగిందని వి.హెచ్. కిషన్ "మేజర్‌న్యూస్"కు తెలిపారు.

**రాష్ట్ర ప్రభుత్వ--ప్రజాప్రతినిధుల-అధికారుల-దాతల సహకారం ఉంటే బ్రతికున్నంత కాలం నిరుపేదల అంత్యక్రియలను నిర్వహిస్తా-వి.హెచ్. కిషన్.....**

దారిద్ర్య రేఖ దిగువననున్న నిరుపేదలు చనిపోతే, వారి దహన సంస్కారాలను శ్మశాన వాటికలో నిర్వహించాలంటే డబ్బుతో కూడుకున్నదని,ఆలాంటి నిరుపేదల మృతదేహాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డిగారు తగిన జోక్యం చేసుకుని,రాష్ట్రంలోని అన్ని శ్మశాన వాటికల్లో నిరుపేదగానున్న వ్యక్తి మృతదేహానికి ఉచితంగా శ్మశాన వాటికల్లో దహన సంస్కారాలు నిర్వహించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌డ్డి ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్లకు తగిన ఆదేశాలు జారీ చేసేందుకు తగిన చొరవ తీసుకోవాలని వి.హెచ్. కిషన్ కోరారు. పాత నగరంలోని కందికల్‌లోని నల్లవాగు శ్మశాన వాటికలోకూడ నిరుపేద శవాలకు ఉచితంగా దహన సంస్కారాలు నిర్వహించేందుకు బల్దియా మేయర్,కమీషనర్‌కూడ తగిన చొరవ తీసుకోవాలన్నారు. మానవత్వంతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని, తాను బ్రతికున్నంత కాలం నిరుపేద శవాలకు అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏప్పటికి సిద్ధంగా ఉంటానని కిషన్ తెలిపారు. ఏవరైనా దారిద్ర్య రేఖకు దిగువగా ఉన్న నిరుపేద వ్యక్తి చనిపోయి,అంత్యక్రియలు చేసేందుకు తగిన ఆర్థిక స్థోమత లే నివారు,తన ఫోన్ 9100391564 అనే నెంబర్‌ను సంప్రదించాలని వి.హెచ్. కిషన్ తెలిపారు. ఏది ఏమైన కిషన్‌లాంటి వ్యక్తులు నేటి సమాజానికి ఎంతో అవసరం. ఏందుకంటారా.... నేటి పరిస్థితుల్లో ఏవరైనా చనిపోతే అంత్యక్రియలు నిర్వహించడంలోకూడ ఎంతో సెంటిమెంట్‌ను పెట్టుకుంటారు. అయితే... కిషన్ విషయంలోమాత్రం అందుకు భిన్నంగా స్పందిస్తాడు. ఏమాత్రం సెంటిమెంట్‌ను పట్టించుకోకుండా ఎంతో నిస్వార్థంగా, నీతి,నిజాయితీగా నిరుపేద మృతుడి కుటుంబీకులనుకల్సి,వారితోనే అంత్యక్రియల కార్యక్రమాన్ని దగ్గర ఉండి నిర్వహించడం ఆయనలోనున్న మానవత్వ గుణం. అందుకే ఓ సినీమాలోని పాట గఅక్షరాల గుర్తుకు వస్తోంది.... ఆ పాటయే "నూటికో...కోటికో....ఒక్కరూ.... ఏప్పుడో....ఏక్కడో....పుడతారూ..... అది కిషన్‌లాంటి వ్యకి పాతబస్తీకి చెందడం కావడం ఎంతో గమనార్హం. కిషన్ అన్నా చేపడుతున్న నిరుపేద అంతిమ దహన సంస్కారం కార్యక్రమంకు మావతాధృకృథంతో స్పందించి, ఆయనకు అండగా నిలవల్సిన అవసరం ఎంతో ఉంది. జై....భోలేనాథ్.

# మధురానగర్‌లో కన్నుల పండువగా హనుమత్ వైభవోత్సవాలు

## అంగ రంగ వైభవంగా లక్ష అరటి పండ్లతో అర్చన



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: మధురానగర్ శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో మూడు రోజుల పాటు మాఘమాస హనుమత్ వైభవోత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. చివరి రోజైన మంగళవారం లక్ష కదళీ ఫల (అరటి పండ్ల) అర్చన అంగ రంగ వైభవంగా సాగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమం శ్రీశ్రీశ్రీ అష్టాక్షరి సంపత్ కుమార్ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో కొనసాగింది. భక్తులు ఈ సందర్భంగా అష్టాక్షరి సంపత్ కుమార్ స్వామి వారి మంగళా శాసనములను, వేద ఆశీర్వచనములను పొందుకొని తరించారు. కార్యక్రమానికి సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి హాజరై శ్రీ అభయాంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు నిర్వాహకులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇక సాయంత్రం తిరువీధి ఉత్సవ కార్యక్రమాన్ని శోభాయమానంగా నిర్వహించారు. కార్యక్రమాలన్నీ ఆలయ ప్రధాన అర్చకులు పవన్ కుమార్ స్వామి నేతృత్వంలో కన్నుల పండువగా జరిగాయి. అదే విధంగా బుధవారం 'మహా శివరాత్రి' పర్వదినాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు తోటకూర నరసింహారావు, తోటకూర వెంకటరమణ తెలిపారు.





# నాణ్యత ప్రమాణాలను పాటించాలి

**● ఇష్టా జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ ● విద్యార్థుల యొక్క అభిప్రాయ సేకరణ**
**● కళాశాలకు అన్ని అనుమతులు ఉన్నాయి : జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవింద్ రామ్**

పటాన్ చెరు మేజర్ న్యూస్....నాణ్యత ప్రమాణాలతో నే ఇష్టా జూనియర్ కళాశాల నిర్వహణ కొనసాగుతున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డ్ జిల్లా అధికారి (డిఐఈఓ)గోవింద్ రామ్ పేర్కొన్నారు. పటేల్ గూడ లోని ఇష్టా జూనియర్ కళాశాలలో నాసిరకం భోజనం వడ్డిస్తున్నారనే వచ్చిన వార్తలపై మంగళవారం సాయంత్రం సంగారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి గోవింద్ రామ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటశాల పరిసరాలను పరిశీలించడంతోపాటు విద్యార్థుల యొక్క అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కళాశాలకు గుర్తింపు లేదనే ప్రచారం అసత్యమని, గుర్తింపు ఉంది కాబట్టే విద్యార్థులు పరీక్ష రాయడానికి ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా హాల్ టికెట్లు అందజేశామన్నారు. విద్యార్థులు ఆందోళన చెందకుండా ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా ధైర్యంగా





పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. ఇష్టా జూనియర్ కాలేజీలోకి బయట వ్యక్తులు వచ్చి అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. పరిసరాల పరిశుభ్రతను ఎప్పటికీ అప్పుడు పరిశీలించాలని విద్యార్థులకు కావలసిన సౌకర్యాలను అందించాలని విద్యాశాఖ నిబంధనల ప్రకారమే కళాశాల నిర్వాహణ కొనసాగుతుందని చెప్పారు. విద్యార్థులు మంచిగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమ పిల్లలని కళాశాలకు పంపిస్తున్నారని తల్లిదండ్రుల ఆశయాలను విద్యార్థులు నిలబెట్టాలని అన్నారు.జిల్లా అధికారితో పాటు ఇష్టా జూనియర్ కాలేజీ అకాడమిక్ డీన్, ప్రేమ్ కుమార్, ప్రిన్సిపల్ దీప, తదితరులు ఉన్నారు.

# ఆధ్యాత్మిక శోభతో ఘనంగా ఏడుపాయల జాతర

**- మహాశివరాత్రి ఏడుపాయల వనదుర్గ అమ్మవారి జాతర ఘనంగా జరిగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి**
**- మూడు రోజులపాటు జరగనున్న ఉత్సవాలు**

పాపన్నపేట మేజర్ న్యూస్: మహాశివరాత్రి జాతర ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించేందుకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏడుపాయల వనదుర్గ అమ్మవారి మహాశివరాత్రి సందర్భంగా జాతర ఏర్పాట్ల పై అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి , డీఎస్పీ ప్రసన్న కుమార్ సంబంధిత జిల్లా అధికారులతో కలిసి ఏడుపాయల హరిత హొటల్ నందు సమీక్ష నిర్వహించారు. మంగళవారం ఏడుపాయల వనదుర్గ అమ్మవారి జాతర పరిసర ప్రాంతాలను వనదుర్గ అమ్మవారి పరిసర ప్రాంతాలను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో



జాతర ఏర్పాట్లపై సమీక్షించారు.

ఫిబ్రవరి 26 నుంచి 28 వరకు 3 రోజుల పాటు ఏడుపాయల జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూలిఏడుపాయల అమ్మవారి క్షేత్రంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే జాతర ఆధ్యాత్మికంగా, దైవికంగా నిబంధనలు పాటిస్తూ, ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

ఏడుపాయల ఆలయంలో జరిగే పూజలలో ఎలాంటి లోపాలు ఉండకుండా చూడాలని, శాస్త్రపరంగా అమ్మవారి పూజలు ఘనంగా జరగాలని, భక్తులకు త్వరగా దర్శనం లభించే విధంగా చర్యలు తీసుకోవాలని, జాతర నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

ఏడుపాయల మహాశివరాత్రి జాతర సందర్భంగా ఎక్కువ బస్సు సర్వీసులు నడపాలని, జాతరకు ఎక్కువ భక్తులు వచ్చే అవకాశం ఉందని, భక్తుల రద్దీ ఆధారంగా డిపో మేనేజర్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ అవసరమైన రోడ్లలో అదనపు సర్వీసులు నడపాలని సూచించారు.

జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలక్కుండా



ఎక్కడికక్కడ త్రాగునీటి సదుపాయాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరంలో అపరిశుభ్రత కాకుండా మూడు షిఫ్ట్ లో పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు.

జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని మంత్రి పేర్కొన్నారు.

జాతరను పర్యవేక్షించేందుకు అన్ని శాఖల అధికారుల నోడల్ ఆఫీసర్ల సమన్వయంతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, భక్తుల కోసం ఎక్కడికక్కడ హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సూచించారు.

గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులు మెచ్చేలా ఏర్పాటు చేసినట్లు వివరించారు.

**- మత్స్య శాఖ ఆధ్వర్యంలో 150మంది గజ ఈతగాళ్లు**
**-2అగ్నిమాపక వాహనాలు, ఒక ద్విచక్ర వాహనం**
**-ఒక హాస్పిటల్ తో పాటు 10వైద్య శిబిరాలు, 4 అంబులెన్స్ లు, 251మంది వైద్య సిబ్బంది**
**-వివిధ ప్రాంతాల నుండి ఆర్టీసీ 400 బస్సులు, టేకుల గడ్డ బస్టాండ్ నుండి 10 ఉచిత మినీ బస్సులు**
**-ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 9 సంచార బృందాలు, 2 చెక్ పోస్టులు,**
**-144 త్రాగునీటి నల్లాల యూనిట్లు, 476 శౌచాలయాలు, 12 జల్లు స్నానాలు, 27 ట్యాంకర్లు సిద్ధం చేశారు**
**-చెత్త సేకరణ కోసం 598 మంది పారిశుధ్య కార్మికులు 8 ట్రాక్టర్లు, 5 ఆటోలు సిద్ధం చేశారు**

**పోలీసు బందోబస్తు...**

జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ముగ్గురు డీఎస్పీలు, 20మంది సీఐలు, 61మంది ఎస్సైలు, 45మంది ఏఎస్సైలు, 96మంది హెడ్ కానిస్టేబుళ్ళు, 301మంది కానిస్టేబుళ్లు, 91మంది మహిళా కానిస్టేబుళ్లు, 252మంది హెూంగార్డులు, 14మంది మహిళా హెూంగార్డులు మొత్తం 883మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారని తెలిపారు.

## చెట్ల పోతారంలో షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం





జిన్నారం మేజర్ న్యూస్:గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని చెట్ల పోతారం గ్రామంలో విద్యుత్ షాక్ తో ఓ ఇల్లు దగ్ధమైంది. మంగళవారం మధ్యాహ్నం స్థానికంగా అద్దెకు నివసించే బీహార్ రాష్ట్రానికి చెందిన ఓం గుప్తా ఇల్లు ప్రమాదవశాత్తు షాట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు దగ్ధమైంది. ఘటనలో సామాన్లు వస్తువులు బట్టలు పూర్తిగా కాలిపోయాయి.ఆ సమయంలో కుటుంబంలోని సభ్యులు ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రాణ నష్టం తప్పింది. పేద కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్థానికులు విజ్ఞప్తి చేశారు.ు

## ఓటిఎస్ రుణాల రికవరీ గడువును పెంచాలి

## - రైతు మాజీ ఎంపిటిసి గాండ్ల నర్సింలు



రేగోడు మేజర్ న్యూస్: పెండింగ్ బకాయిలు ఉన్న రైతులకు తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఈనెల 28వ తేదీ వరకు రైతుకు ఉన్న (ఓ టీ ఎస్) బకాయి లోన్ లో 25శాతం చెల్లిస్తే వారి బకాయిలను రద్దు చేస్తాం అని తెలపడం జరిగిందని మంగళవారం రేగోడు లో మాజీ ఎంపిటిసి గాండ్ల నర్సింలు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల కోసం బ్యాంకు ఉన్నతాధికారులు, రైతుల కోసం ఈ ఆర్థిక సంవత్సరం మార్చి చివరివరకు అవకాశం కల్పించలని, అదేవిధంగా బ్యాంకు అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని మాజీ ఎంపిటిసి పేర్కొన్నారు .

## మోటార్ సైకిల్ పైనుంచి పడి వ్యక్తి మృతి

కొండాపూర్ మెజర్ న్యూస్:- మండలంలోని మారేపాలి గ్రామస్తుడైన ఉత్తరపల్లి రాములు తండ్రి నారాయణ, వయస్సు 40 సం,, లు అనే వ్యక్తి మల్లేపల్లి గ్రామశివారులో గల %ఖ.దీ% కంపెనీ నందు కాంట్రాక్టు వర్కర్ గా పనిచేస్తాడు, అయితే తేదీ 25-02-2025 నాడు ఉదయం 6.00 గంటలకు తన యొక్క మోటార్ సైకిల్ పై ఫస్ట్ షిఫ్ట్ డ్యూటీ కొరకు కంపెనీ మెయిన్ గేట్ లోపలి వెళ్లి కంపెనీలోకి వెళ్తుండగా, అడ్మిన్ బిల్డింగ్ వద్దకు వెళ్ళగానే తన మోటార్ సైకిల్ ను అతివేగంగా నడుపుకుంటూ వెళ్లి బిల్డింగ్ యొక్క కిటికీ అద్దాలకు ఢీ కొట్టగా మొఖానికి బలమైన గాయాలు అయ్యి అక్కడికక్కడే చనిపోయినాడు. మృతునికి వరుసకు అన్న అయిన ఉత్తరపల్లి రాజు తండ్రి వీరయ్య ఇచ్చిన దరఖాస్తు మీరాకు కొండాపూర్ %హా×% హరిశంకర్ కేసు నమోదు చేనుకుని పరిశోధన ప్రారంభించారు.